| SUBJECT CODE | SUBJECT | PAPER |
|---|---|---|
| A-00-01 | GENERAL PAPER ON TEACHING AND RESEARCH APTITUDE | I |

| QUESTION BOOKLET SERIES | HALL TICKET NUMBER | QUESTION BOOKLET NUMBER |
|---|---|---|
| B | OMR SHEET NUMBER | |

| DURATION | MAXIMUM MARKS | NUMBER OF PAGES | NUMBER OF QUESTIONS |
|---|---|---|---|
| 1 HOUR 15 MINUTES | 100 | 24 | 60 |

This is to certify that, the entries made in the above portion are correctly written and verified.

**Candidates Signature** **Name and Signature of Invigilator**

## Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of sixty (60) multiple-choice type of questions, out of which the candidate would be required to answer any fifty (50) questions. In the event of the candidate attempting more than fifty questions, the first fifty questions attempted by the candidate would be evaluated.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested **to open the booklet and compulsorily examine it as below** :
   - (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   - (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   - (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.

   **Example** : (A) (B) ● (D)

   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Answer Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. **The candidate must handover the OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily** and must not carry it with you outside the Examination Hall. The candidate is allowed to take away the carbon copy of OMR Sheet and used Question paper booklet at the end of the examination.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

## అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము అరవై (60) బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది. వాటి నుండి అభ్యర్థి ఏవైనా యాభై (50) ప్రశ్నలకు సమాధానాలను గుర్తించాలి. అభ్యర్థి యాభై ప్రశ్నలకన్నా ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలు గుర్తించినట్లయితే మొదటి యాభై ప్రశ్నలకు గుర్తించిన సమాధానాలే మూల్యాంకనం చేయబడతాయి.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో <u>ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.</u>
   - (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   - (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   - (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.

   **ఉదాహరణ :** (A) (B) ● (D)

   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. **పరీక్ష పూర్తయిన తర్వాత మీ OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్ష పర్యవేక్షకుడికి ఇవ్వాలి.** వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్ళకూడదు. పరీక్ష పూర్తయిన తరువాత అభ్యర్థులు ప్రశ్న పత్రాన్ని, OMR పత్రం యొక్క కార్బన్ కాపీని తీసుకువెళ్ళవచ్చు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

DO NOT WRITE HERE

# GENERAL PAPER ON TEACHING AND RESEARCH APTITUDE

## బోధన మరియు సంశోధనా సామర్థ్య సామాన్య పత్రిక

## Paper – I

## పేపర్ – I

1. A teacher should have
   (A) Authority on the subject, Effective communication
   (B) Presence of mind
   (C) Conviction, commitment, involvement
   (D) Competencies and skills of teaching

2. A clean anaerobic fuel of organic origin is
   (A) Biogas
   (B) Coal
   (C) Minerals
   (D) Solar Energy

3. The maximum loss of forest lands in India is due to
   (A) Agriculture
   (B) Industries
   (C) Transportation
   (D) River valley projects

4. In a row of thirty three girls facing north, F is thirteenth from the right end. There are 9 girls between D and F. What is D's position from the left end of the row ?
   (A) Twenty third
   (B) Third
   (C) Eleventh
   (D) Data Inadequate

1. ఉపాధ్యాయునికి ఉండవలసినది
   (A) విషయం పై పట్టు, ప్రభావ పూరిత భావ ప్రసరణ
   (B) సమయస్ఫూర్తి
   (C) ధృఢవిశ్వాసం, అంకితభావం, సంలగ్నత
   (D) బోధనా సామర్థ్యాలు, నైపుణ్యాలు

2. స్వచ్ఛమైన సేంద్రియ ఆధారిత వాయురహిత ఇంధనం
   (A) బయోగ్యాస్
   (B) బొగ్గు
   (C) ఖనిజాలు
   (D) సౌరశక్తి

3. భారతదేశంలో అటవీ నేలలకు గరిష్ఠ నష్టం దేనివల్ల జరుగుతోంది ?
   (A) వ్యవసాయం
   (B) పరిశ్రమలు
   (C) రవాణా
   (D) నదీ లోయ ప్రాజెక్టులు

4. ఉత్తరం వైపు చూస్తున్న ముప్పై మూడు మంది బాలికల వరుసలో F కుడి చివర నుండి పదమూడవ స్థానంలో ఉంది. D మరియు F ల మధ్య తొమ్మిది మంది బాలికలున్నారు. అయితే, వరుసలోని ఎడమ చివర నుండి D స్థానం ఎన్నవది ?
   (A) ఇరవైమూడవది
   (B) మూడవది
   (C) పదకొండవది
   (D) సమాచారం చాలినంత లేదు

**5.** In this question, there are three statements followed by four conclusions. You have to take the three given statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the given conclusions logically follows from the three statements disregarding commonly known facts.

**Statements** :

Some bottles are bulbs.

Some bulbs are buttons.

Some bats are bottles.

Which of the following conclusion is definitely false ?

(A) Some bottles are bats

(B) No bulb is button

(C) Some buttons are bulbs

(D) None of the above

**6.** Teachers with poor interpersonal skills have

(A) A blind style of functioning

(B) A close style of functioning

(C) An open style of functioning

(D) A hidden style of functioning

**7.** Listening is a

(A) Physiological process that occurs without effort

(B) Natural Habit

(C) Complex process that involves steps

(D) Reflex

**8.** People who engage in frank and open expression of their feeling are considered

(A) Aggressive (B) Rude

(C) Assertive (D) Inconsiderate

**5.** కింది ప్రశ్నలో మూడు ప్రవచనాలకు నాలుగు ముగింపులు ఇవ్వబడినాయి. ఇచ్చిన ప్రవచనాలు సాధారణంగా తెలిసిన నిజాలకు విరుద్ధంగా ఉన్నా కూడా వాటిని నిజమే అనుకొని కింద ఇచ్చిన ముగింపులలో ఏది తార్కికంగా ఆ ప్రవచనాలను అనుసరించి ఉందో నిర్ణయించండి.

**ప్రవచనాలు** :

కొన్ని సీసాలు బల్బులు

కొన్ని బల్బులు బటన్‌లు

కొన్ని బ్యాట్‌లు సీసాలు

కింద ఇచ్చిన ఏ ముగింపు ఖచ్చితంగా తప్పు ?

(A) కొన్ని సీసాలు బ్యాట్‌లు

(B) ఏ బల్బూ బటన్ కాదు

(C) కొన్ని బటన్‌లు బల్బులు

(D) పై వాటిలో ఏదీ కాదు

**6.** వ్యక్తంతర నైపుణ్యాలను తక్కువగా కలిగిన ఉపాధ్యాయులు కలిగి ఉండేది

(A) గుడ్డిగా విధి నిర్వహిస్తారు

(B) విధి నిర్వహణ సంవృతంగా చేస్తారు

(C) విధి నిర్వహణ వివృతంగా చేస్తారు

(D) విధి నిర్వహణ దాపరికంగా చేస్తారు

**7.** వినడం అనేది

(A) అప్రయత్నంగా జరిగే శారీరక ప్రక్రియ

(B) సహజ అలవాటు

(C) సోపానాలను కలిగి ఉండే ఒక సంక్లిష్ట ప్రక్రియ

(D) ప్రతిక్రియ

**8.** తమ అనుభూతులను నిర్మొహమాటంగా, బాహ్యంగా వ్యక్తపరిచే వ్యక్తులను ఏ విధంగా భావించడం జరుగుతుంది ?

(A) కలహాశీల (B) మొరటు

(C) నిశ్చితమైన (D) నిర్లక్ష్యమైన

9. Troposphere and Thermosphere belong to
(A) Atmosphere (B) Lithosphere
(C) Hydrosphere (D) Biosphere

10. HTML tags define
(A) The data types of elements of document
(B) Presentation of specified elements of a document
(C) The contents of the document
(D) The structure of the document

11. Match the pairs :

| | **List A** | | **List B** |
|---|---|---|---|
| 1) | Kinesics | a) | Science of the movement of our eyes |
| 2) | Occulesics | b) | Science of space |
| 3) | Paralinguistics | c) | Concept of Time |
| 4) | Proxemics | d) | Language of Touch |
| 5) | Artifacts | e) | Pitch, tone, modulation |
| 6) | Chronemics | f) | Postures, gestures, head nods etc. |
| 7) | Tactilics | g) | Appearance, clothing, personal objects |

**Codes :**

| | | | | |
|---|---|---|---|---|
| (A) | 1 – d | 2 – a | 3 – c | 4 – e |
| | 5 – b | 6 – g | 7 – f | |
| (B) | 1– f | 2 – a | 3 – e | 4 – b |
| | 5 – g | 6 – c | 7 – d | |
| (C) | 1 – b | 2 – a | 3 – c | 4 – d |
| | 5 – e | 6 – f | 7 – g | |
| (D) | 1– c | 2 – a | 3 – b | 4 – d |
| | 5 – e | 6 – g | 7 – f | |

9. ట్రోపోస్ఫియర్, థర్మోస్ఫియర్ కింది వాటిలో దేనికి చెందినది ?
(A) వాతావరణం (B) శిలావరణం
(C) జలావరణం (D) జీవావరణం

10. HTML దేనిని నిర్వచిస్తుంది ?
(A) ఒక దస్తావేజులోని మూలకాల యొక్క సమాచార రకాలు
(B) ఒక దస్తావేజులోని నిర్దిష్టమూలకాల ప్రదర్శన
(C) ఒక దస్తావేజులోని అంశాలు
(D) ఒక దస్తావేజు నిర్మాణం

11. కింది వాటిని జతపరచండి :

| | **పట్టిక A** | | **పట్టిక B** |
|---|---|---|---|
| 1) | కైనెసిక్స్ | a) | మన కళ్ల కదలికల శాస్త్రం |
| 2) | అకులెసిక్స్ | b) | అంతరిక్షశాస్త్రం |
| 3) | పారాలింగ్విస్టిక్స్ | c) | కాలం యొక్క భావన |
| 4) | ప్రాక్సెమిక్స్ | d) | స్పర్శా భాష |
| 5) | ఆర్టిఫాక్ట్స్ | e) | స్థాయి, స్వరం, స్వరభేదం |
| 6) | క్రోనెమిక్స్ | f) | భంగిమ, హావ భావాలు, తల ఊపులు మొదలైనవి |
| 7) | టాక్టైలిక్స్ | g) | వేష భాష, దుస్తులు, వ్యక్తిగత వస్తువులు |

కోడ్స్ :

| | | | | |
|---|---|---|---|---|
| (A) | 1 – d | 2 – a | 3 – c | 4 – e |
| | 5 – b | 6 – g | 7 – f | |
| (B) | 1– f | 2 – a | 3 – e | 4 – b |
| | 5 – g | 6 – c | 7 – d | |
| (C) | 1 – b | 2 – a | 3 – c | 4 – d |
| | 5 – e | 6 – f | 7 – g | |
| (D) | 1– c | 2 – a | 3 – b | 4 – d |
| | 5 – e | 6 – g | 7 – f | |

12. Your description of who you are as a person is your

(A) Self awareness

(B) Self esteem

(C) Self concept

(D) Self disclose

13. A systematic inquiry conducted by teacher, researcher, principal, school counsellor, or other stakeholder in the teaching/ learning environment is known as

(A) Ethnography

(B) Narrative research

(C) Mixed methods of Research

(D) Action Research

14. In the conduct of research the process in which generalizations are inferred from specific facts or conclusions are derived from individual observations is called as

(A) Deductive strategy

(B) Deductive reasoning

(C) Inductive strategy

(D) Explanatory strategy

12. వ్యక్తిగా మీరు ఏమిటో మీరు వివరించడాన్ని ఏమంటారు ?

(A) స్వీయ అవగాహన

(B) ఆత్మగౌరవం

(C) ఆత్మభావన

(D) ఆత్మ ఆవిష్కరణ

13. బోధన అభ్యసన వాతావరణంలో ఉన్న ఉపాధ్యాయుడు, పరిశోధకుడు, ప్రధాన ఆచార్యుడు, పాఠశాల మంత్రణకుడు లేదా ఇతర భాగస్వాములు చేసే వ్యవస్థీకృతమైన పరిశోధనను ఏమంటారు ?

(A) నరవర్గశాస్త్రం

(B) వివరణాత్మక పరిశోధన

(C) మిశ్రమ పద్ధతుల పరిశోధన

(D) చర్యాత్మక పరిశోధన

14. పరిశోధనను నిర్వహించడంలో నిర్దిష్ట వాస్తవాల నుండి సాధారణీకరణాలను చేయడం లేదా వైయక్తిక పరిశీలనల నుండి ముగింపులను రూపొందించడాన్ని ఏమంటారు ?

(A) ప్రయోగాత్మక వ్యూహం

(B) నిగమన తర్కం

(C) ఆగమన తర్కం

(D) వివరణాత్మక వ్యూహం

**15.** Match the following methods of teaching with its effective use

| List A | List B |
|---|---|
| a) Inspire, ignites, stimulates, thinking Reasoning in students | 1. Discussion |
| b) Sharing ideas, mutual help stimulates thinking together | 2. Lecture |
| c) Understands others points of view, clarification, Comprehension, new ideas are generated. | 3. Collaboration |
| d) Self-learning, confidence building, active Participation in discussion. | 4. Seminar |
| | 5. Problem solving |

**Codes :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 5 | 4 |
| (B) | 2 | 3 | 4 | 5 |
| (C) | 1 | 4 | 2 | 3 |
| (D) | 2 | 3 | 1 | 4 |

**15.** కింద ఇచ్చిన బోధనా పద్ధతులను వాటి ప్రభావపూరిత ఉపయోగాలతో జతపరచండి.

| పట్టిక – A | పట్టిక – B |
|---|---|
| a) విద్యార్థులలో ఆలోచనను తర్కాన్ని స్ఫూర్తి కలిగించేది, జ్వలింపజేసేది ఉద్దీపింపజేసేది | 1. చర్చ |
| b) భావనలను పంచుకొంటూ, పరస్పరం సహాయం చేసుకొంటూ కలిసికట్టుగా ఆలోచనను ఉద్దీపింపజేసేది | 2. ఉపన్యాసం |
| c) ఇతరుల దృక్పథాలను, వివరణలను గ్రహిస్తూ కొత్త భావనలను ఉత్పత్తి చేసేది | 3. సంయుక్త |
| d) స్వీయ–అభ్యసనం, విశ్వాస నిర్మాణం చర్చలో చురుకుగా పాల్గొనేలా చేసేది | 4. సదస్సు |
| | 5. సమస్యా పరిష్కారం |

**కోడ్స్ :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 5 | 4 |
| (B) | 2 | 3 | 4 | 5 |
| (C) | 1 | 4 | 2 | 3 |
| (D) | 2 | 3 | 1 | 4 |

**16.** Which of the following parameters are considered essential for the measurement of Quality Education in India ?

(A) Quality infrastructure, Curriculum and Capital investment measures

(B) Quality assurance, Quality Performance and Quality outcome measures

(C) Capital investment, Research output and Value-based education measures

(D) Vision, Mission and Capital investment measures

**17.** In a certain code CURTAIN is written as XAIGEOM. How is TABLE written in that code ?

(A) ELBAT

(B) GFYIO

(C) GEYOI

(D) GEYIO

**18.** Which of the following will come in the place of question mark ?

FHJ KNQ RVZ ?

(A) ABC (B) ACD

(C) BEG (D) AFK

**19.** The logic of qualitative data analysis is described as

(A) Objective (B) Deduction

(C) Inductive (D) Subjective

**16.** భారతదేశంలో గుణాత్మక విద్యను అంచనా వేయడానికి కింద ఇచ్చిన ఏయే స్థితి మాపనాలను (parameters) పరిగణనలోకి తీసుకొంటారు ?

(A) గుణాత్మక మౌలిక సదుపాయాలు, విద్యా ప్రణాళిక, పెట్టుబడికి చేసే ఏర్పాట్లు

(B) గుణాత్మకతా హామీ, గుణాత్మక నిష్పాదన, గుణాత్మకత సాధనకై చేసే ఏర్పాట్లు

(C) పెట్టుబడి, పరిశోధనా ఫలితాలు, విలువల ఆధారిత విద్యకై చేసే ఏర్పాట్లు

(D) దార్శనికత, చర్యాకార్యక్రమం, పెట్టుబడికై చేసే ఏర్పాట్లు

**17.** ఒక నిర్దిష్ట సంకేతం ప్రకారం CURTAIN అనేది XAIGEOM గా రాయడం జరిగింది. అదే సంకేతం ప్రకారం TABLE అనే దానిని ఏ విధంగా రాయాలి ?

(A) ELBAT

(B) GFYIO

(C) GEYOI

(D) GEYIO

**18.** FHJ KNQ RVZ ?

ప్రశ్న గుర్తు ఉన్న స్థానంలో రావలసినది కింది వాటిలో ఏది ?

(A) ABC (B) ACD

(C) BEG (D) AFK

**19.** గుణాత్మక సమాచార విశ్లేషణలోని తర్కాన్ని ఎలా వర్ణిస్తారు ?

(A) విషయనిష్ట (B) నిగమన

(C) ఆగమన (D) ఆత్మాశ్రయ

**20.** The purpose of qualitative research is to

(A) Promote a deep, holistic understanding of a phenomenon of interest

(B) Describe participant's attitudes on a five point scale ranging from strong negative (1) to strongly positive (5)

(C) Establish causal relationships in a natural context

(D) Interview and observe participants to confirm theoretical propositions

**21.** In a certain code SLPWK is written as 531@% and MEAK is written as 26©%. How is LPSE written in that code ?

(A) 3@16 (B) 3516

(C) 3156 (D) 3©16

**22.** If 'Green' means 'Yellow', 'Yellow' means 'White', 'White' means 'Red' 'Red' means 'Violet', 'Violet' means 'Black'; then which of the following will be the colour of human blood ?

(A) Red (B) Black

(C) Green (D) White

**23.** How do you treat a student who is irregular to the class ?

(A) Try to find the genuinity and help the student to be regular

(B) Enquire with the student the reasons for irregularity and make the student be conscious

(C) Teacher uses sarcastic language and humiliates the student

(D) Report matter to the principal and also to the parents

**20.** గుణాత్మక పరిశోధన ఉద్దేశ్యం

(A) ఆసక్తికల ఒక దృగ్విషయం పట్ల లోతుగా, పరిపూర్ణంగా అవగాహనను పెంపొందించడం

(B) పరిశోధనలో పాల్గొనే భాగస్వామి వైఖరులను గాఢమైన ప్రతికూలత (1) నుంచి గాఢమైన సానుకూలత (5) వ్యాపనం గల పంచబిందు మాపని ఆధారంగా వివరించడం

(C) సహజ నేపథ్యంలో కార్యకారణ సంబంధాలను నిరూపించడం

(D) పరిశోధనలో పాల్గొనే భాగస్వాములను పరిశీలిస్తూ ప్రశ్నల ద్వారా సమాధానాలను సేకరిస్తూ సిద్ధాంత పర ప్రతిపాదనలను రుజువు చేయడం

**21.** ఒక నిర్దిష్ట సంకేతంలో SLPWK అనేది 531@% గా MEAK అనేది 26©% గా రాయడం జరిగింది. అయితే అదే సంకేతం ప్రకారం LPSE ను ఎలా రాయాలి ?

(A) 3@16 (B) 3516

(C) 3156 (D) 3©16

**22.** 'ఆకుపచ్చ' అనగా 'పసుపుపచ్చ' అయితే 'పసుపుపచ్చ' అనగా 'తెలుపు' అయితే 'తెలుపు' అనగా 'ఎరుపు' అయితే, 'ఎరుపు' అనగా 'ఊదారంగు' అయితే, 'ఊదారంగు' అనగా 'నలుపు' అయితే కింది వాటిలో ఏది మానవ రక్తం యొక్క రంగు అవుతుంది ?

(A) ఎరుపు (B) నలుపు

(C) ఆకుపచ్చ (D) తెలుపు

**23.** తరగతికి క్రమం తప్పకుండా రాని విద్యార్థితో ఏ విధంగా వ్యవహరిస్తారు ?

(A) వాస్తవాన్ని కనుక్కోవడానికి ప్రయత్నించి విద్యార్థి క్రమం తప్పకుండా సహాయపడతారు

(B) విద్యార్థి క్రమం తప్పడానికి గల కారణాలను విచారించి అతను జాగరూకతో ఉండేలా చేస్తారు

(C) వ్యంగ్య భాషను ఉపయోగిస్తూ విద్యార్థిని అవమానపరుస్తాను

(D) ఈ విషయాన్ని ప్రధానాచార్యునితో పాటు అతని తల్లిదండ్రులకు నివేదిస్తారు

**24.** Match the following :

| | **List 1** | | **List 2** |
|---|---|---|---|
| a) | Fundamental Research | 1) | To find solutions to problems faced by practitioners |
| b) | Applied Research | 2) | To establish facts experimentally |
| c) | Action Research | 3) | To identify right practices on the basis of established theory |
| d) | Case study | 4) | To establish concepts, principles, and theories |
| e) | Experimental Research | 5) | To study individuals in detail |

| **Codes** : | **(a)** | **(b)** | **(c)** | **(d)** | **(e)** |
|---|---|---|---|---|---|
| (A) | (4) | (3) | (1) | (5) | (2) |
| (B) | (1) | (3) | (4) | (2) | (5) |
| (C) | (2) | (3) | (4) | (1) | (5) |
| (D) | (5) | (2) | (4) | (3) | (1) |

**25.** The ability to communicate effectively is :

(1) A learned behaviour

(2) An acquired behaviour

(3) A casual behaviour

**Codes** :

(A) (3) is correct

(B) (1) is correct

(C) (2) and (3) are correct

(D) None of the above

**24.** కింది వాటిని జతపరచండి :

| | **పట్టిక 1** | | **పట్టిక 2** |
|---|---|---|---|
| a) | మౌలిక పరిశోధన | 1) | వృత్తిలో ఉన్నవారు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారాలను కనుక్కోవడం |
| b) | అనువర్తిత పరిశోధన | 2) | వాస్తవాలను ప్రయోగాత్మకంగా నిరూపించడం |
| c) | చర్యాత్మక పరిశోధన | 3) | నిరూపించబడిన సిద్ధాంతం ఆధారంగా సరైన ఆచరణలను గుర్తించడం |
| d) | వ్యక్తి అధ్యయన పద్ధతి | 4) | భావనలు, సూత్రాలు, సిద్ధాంతాలను నిరూపించడం |
| e) | ప్రయోగాత్మక పరిశోధన | 5) | వ్యక్తులను వివరణాత్మకంగా అధ్యయనం చేయడం |

| కోడ్స్ : | **(a)** | **(b)** | **(c)** | **(d)** | **(e)** |
|---|---|---|---|---|---|
| (A) | (4) | (3) | (1) | (5) | (2) |
| (B) | (1) | (3) | (4) | (2) | (5) |
| (C) | (2) | (3) | (4) | (1) | (5) |
| (D) | (5) | (2) | (4) | (3) | (1) |

**25.** ప్రభావపూరితంగా చేసే భావప్రసరణ అనేది

(1) అభ్యసించిన ప్రవర్తన

(2) ఆర్జిత ప్రవర్తన

(3) ఆకస్మిక ప్రవర్తన

కోడ్స్ :

(A) (3) సరైనది

(B) (1) సరైనది

(C) (2) మరియు (3) సరైనవి

(D) పైవేవియూ కాదు

**26.** Which of the following committee constituted by the University Grants Commission (UGC) has recommended the PPP model in Higher Education ?

(A) Mukesh Ambani and Kumaramangalam Birla Committee

(B) Dr. Swaminathan Committee

(C) Prof. Yashpal Committee

(D) K.B. Pawar Committee

**27.** By an extranet we mean

(A) An extra fast computer network

(B) The intranets of two co-operating organizations interconnected via a secure leased line

(C) An extra network used by an organization for higher reliability

(D) An extra connection to internet provided to co-operating organization

**26.** విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (UGC) నియమించిన ఏ కమిటి ఉన్నత విద్యలో PPP నమూనాను సిఫారసు చేసింది ?

(A) ముఖేశ్ అంబాని, కుమార మంగళం బిర్లా కమిటి

(B) డా॥ స్వామినాథన్ కమిటి

(C) ఆచార్య యశ్‌పాల్ కమిటి

(D) కె.బి. పవార్ కమిటి

**27.** 'ఎక్స్‌ట్రానెట్' అనేది

(A) అదనంగా వేగవంతమైన కంప్యూటర్ సమాహారం

(B) లీజుకు తీసుకొన్న సురక్షిత సమాచార మార్గం ద్వారా పరస్పర సంధానం కలిగిన రెండు సహకారయుత సంస్థల మధ్య ఉండే అంతర్గత జాలం

(C) ఉన్నతమైన విశ్వసనీయత కోసం ఒక సంస్థ ఉపయోగించే నెట్‌వర్క్

(D) సహకారాన్ని అందించే సంస్థకు ఇచ్చిన అదనపు అంతర్జాల సంధానం

**28.** Which of the following are the functions of the National Commission for Higher Education and Research (NCHER) ?

i) To develop curriculum in complementarity with new fields of knowledge and to provide conducive environment for flexible academic framework for self development, entrepreneurship and skill acquisition.

ii) To give recognition to institutes of Technical Education and Research, disbursement of funds, monitoring higher educational institutes and promotion of standards of teaching

iii) To regulate the entry and operation of foreign educational institutions and prescribes the mechanism through which the transparency, efficiency and accountability can be ensured in the governing system of universities

iv) To facilitate mobility among students from vocational education courses to general higher education

(A) i, ii, iii are correct

(B) ii, iii, iv are correct

(C) i, iii, iv are correct

(D) i, ii, iv are correct

**29.** The degree to which the findings of the study can be generalized to a wider population known as

(A) Analysis validity

(B) Construct validity

(C) Internal validity

(D) External validity

**28.** కింద ఇచ్చిన వాటిలో ‘జాతీయ ఉన్నత విద్య పరిశోధన కమిటి’ (NCHER) విధులేవి ?

i) సరికొత్త జ్ఞాన రంగాలకు అనుబంధంగా విద్యా ప్రణాళికను అభివృద్ధి చేస్తూ స్వీయ వికాసానికి, పారిశ్రామికత్వ ప్రోత్సాహానికి, నైపుణ్యాలను సముపార్జించడానికి దోహదపడే నమ్యత కలిగిన విద్యాత్మక చట్రానికి కావలసిన అనుకూల వాతావరణాన్ని కల్పించడం

ii) సాంకేతిక విద్య, పరిశోధనా సంస్థలకు గుర్తింపునివ్వడం, నిధుల పంపకం, ఉన్నత విద్యా సంస్థలను పర్యవేక్షించడం మరియు బోధనా ప్రమాణాలను పెంపొందించడం

iii) విదేశీ విద్యా సంస్థల ప్రవేశం, నిర్వహణను క్రమబద్ధీకరించడంతో పాటు విశ్వవిద్యాలయాల పాలనా వ్యవస్థలో పారదర్శకత, సమర్థత, జవాబుదారీతనాలకు హామీ ఇచ్చే యంత్రాగాన్ని నిర్దేశించడం

iv) ఔద్యోగిక విద్యా కోర్సుల నుండి సాధారణ ఉన్నత విద్య వైపు విద్యార్థుల చలనశీలతను సౌలభ్యం చేయడం

(A) i, ii, iii సరైనవి

(B) ii, iii, iv సరైనవి

(C) i, iii, iv సరైనవి

(D) i, ii, iv సరైనవి

**29.** ఒక అధ్యయనంలో కనుక్కున్న విషయాలు విస్తృత జనాభాకు సాధారణీకరించగలిగే స్థాయిని ఏమంటారు ?

(A) విశ్లేషణ సప్రమాణత

(B) అన్వయ సప్రమాణత

(C) అంతర్గత సప్రమాణత

(D) బాహ్య సప్రమాణత

**30.** Which of the following are implementable strategies to meet the needs of heterogeneous students in a class ?

1) Varied types and levels of learning experience
2) Identify needs of each student and plan accordingly
3) Introduce various participant methods like, collaboration, project, discussion, etc.
4) Create stimulating and enriching environment to develop interest in learning.

(A) 3 and 4 are correct
(B) 2 and 4 are correct
(C) 1 and 3 are correct
(D) All the four are correct

**31.** Which of the following method involves a systematic and comprehensive study of a particular community, organization, groups etc. with a view to the analysis of social problem and the presentation of recommendations for its solution ?

(A) Experimental method
(B) Survey method
(C) Historical method
(D) Quantitative method

**32.** A 21st century teacher should have an edge over conventional teacher

(A) Teacher should be familiar with ICT, Life skills, International themes
(B) Effective communication, ICT
(C) Authority on subject, sources of learning
(D) Abilities to engage children to use ICT skills, Life skills and international themes to learn on their own

**30.** తరగతిలోని విజాతీయ విద్యార్థుల అవసరాలను తీర్చడానికి అమలు చేయదగిన వ్యూహాలు కింది వాటిలో ఏవి ?

1) వివిధ రకాలు, స్థాయిల అభ్యసనా అనుభవాలు
2) ప్రతి ఒక్క విద్యార్థి అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా ప్రణాళిక చేయడం
3) సంయుక్త పద్ధతి, పరికల్పన పద్ధతి, చర్చా పద్ధతి వంటి వివిధ భాగస్వామ్యయుత పద్ధతులను ప్రవేశపెట్టడం
4) అభ్యసన పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఉత్తేజకరమైన, మెరుగైన వాతావరణాన్ని సృష్టించడం

(A) 3 మరియు 4 సరైనవి
(B) 2 మరియు 4 సరైనవి
(C) 1 మరియు 3 సరైనవి
(D) 1, 2, 3, 4 సరైనవి

**31.** ఒక నిర్దిష్ట ప్రజాసముదాయాన్ని, సంస్థను, సమూహాలు మొదలగు వాటిలో సామాజిక సమస్యను విశ్లేషించి పరిష్కారానికై సిఫారసులను ప్రతిపాదించడానికి చేసే వ్యవస్థీకృతమైన సమగ్రమైన అధ్యయన పద్ధతి ఏది ?

(A) ప్రయోగాత్మక పద్ధతి
(B) సర్వే పద్ధతి
(C) చారిత్రక పద్ధతి
(D) పరిమాణాత్మక పద్ధతి

**32.** సంప్రదాయ ఉపాధ్యాయునికంటే మెరుగ్గా ఉండాలంటే 21 వ శతాబ్దపు ఉపాధ్యాయునికి ఉండవలసినది

(A) ఉపాధ్యాయునికి ICT, జీవన నైపుణ్యాలు, అంతర్జాతీయ అంశాల పట్ల పరిచయం ఉండటం
(B) ప్రభావపూరిత భావప్రసరణ, ICT
(C) విషయం పై అభ్యసనా మూలాల పై పట్టు ఉండటం
(D) ICT నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలు, అంతర్జాతీయ అంశాలను తమకు తాము నేర్చుకునేలా విద్యార్థులను నిమగ్నం చేసే సామర్థ్యాలు

Read the following passage and answer the questions from **Q.No. 33 to 37** given below :

To many people, Switzerland is the country of the Alps, though not all of it is mountainous. Northern Switzerland, like neighboring regions of Eastern France and South-West Germany, is a land of hills and woods but also of cities and industries. Basel is world famous for pharmaceuticals and Zurich and its suburbs for electrical engineering and machinery. It is non-alpine Switzerland that produces the cheese, the chocolates, the clocks and the watches for which the country is renowned.

The alps occupy the southern half of the country. They form two main east-west chains, divided by the straight line of the upper valleys of the Rhone and Rhine. The northern chain wholly in Switzerland contains Eiger and Jungfrau peaks.

The Alps also influence Swiss life though their impact on climate. They divide the Mediterranean world from the central European. There are many regional variations in climate. But generally the mountain air is clear and clean - a factor that has resulted in Switzerland attracting invalids from all over the world to its hospitals and clinics.

**33.** According to the passage which region has a major share of mountains to the exclusion of other land forms ?

(A) Southern Switzerland

(B) Eastern France

(C) South- West Germany

(D) Northern Switzerland

కింద ఇచ్చిన పాఠ్యభాగాన్ని చదివి దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి. (**Q.No. 33** నుండి **Q.No. 37** వరకు) :

స్విట్జర్‌లాండ్ మొత్తం పర్వతమయం కాకపోయినా అనేక మంది ప్రజలకు అది ఆల్ప్స్ దేశమనే భావన ఉంది. పొరుగు ప్రాంతాలైన తూర్పు ఫ్రాన్స్, నైరుతి జర్మనీ లాగా ఉత్తర స్విట్జర్లాండ్ కొండలు అడవులతో పాటు నగరాలు, పరిశ్రమలను కూడా కలిగి ఉంది. బాసెల్ ప్రపంచ ప్రసిద్ధమైన మందుల పరిశ్రమను కలిగి ఉంటే జ్యూరిచ్ దాని సరిహద్దు పట్టణ ప్రాంతం విద్యుత్ ఇంజనీరింగ్, మెషినరీలకు ప్రసిద్ధి. ఆల్ప్సేతర స్విట్జర్‌లాండ్ ప్రాంతంలోనే దేశానికి ఎంతో పేరు తెచ్చిన జున్ను, చాకొలెట్లు, గడియారాలు తయారవుతాయి.

ఆల్ప్స్ పర్వతాలు దేశంలో దక్షిణ సగభాగాన్ని ఆక్రమించి ఉంటాయి. అవి రెండు ప్రధాన తూర్పు–పడమర శ్రేణులను కలిగి ఉండి రోన్, రైన్ అనబడే ఎగువ లోయల సరళరేఖచే విభజింపబడింది – స్విట్జర్‌లాండ్‌లోని మొత్తం ఉత్తర శ్రేణిలో ఎయ్‌గర్ మరియు జంగ్‌ఫ్రా శిఖరాలున్నాయి.

ఆల్ప్స్ పర్వతాలు వాతావరణం పై 'ప్రభావం' చూపుతూ స్విట్జర్లాండ్‌లోని జీవితాన్ని ప్రభావితం చేస్తుంటాయి. అవి మెడిటరేనియన్ ప్రపంచాన్ని మధ్య యూరప్ నుండి వేరు చేస్తాయి. ఆల్ప్స్ వాతావరణంలో ఎన్నో ప్రాంతీయ వైవిధ్యతలున్నాయి కానీ సాధారణంగా పర్వతప్రాంత గాలి పూర్తిగా పరిశుభ్రంగా ఉండటంవల్ల స్విట్జర్లాండ్‌లోని ఆసుపత్రులు వైద్యశాలలకు ప్రపంచంలోని రోగులు ఆకర్షితులవుతున్నారు.

**33.** పాఠ్యభాగం ప్రకారం, ఇతర నేల రకాలను మినహాయిస్తే ఏ ప్రాంతం పర్వతాలను ప్రధాన భాగంగా ఉంది ?

(A) దక్షిణ స్విట్జర్‌లాండ్

(B) తూర్పు ఫ్రాన్స్

(C) నైరుతి జర్మని

(D) ఉత్తర స్విట్జర్‌లాండ్

**34.** Switzerland's climate which attracts invalids from all over the world can be described as

(A) salacious (B) salubrious

(C) felicitous (D) boisterous

**35.** In the first sentence the word "it" in the phrase " not all of <u>it</u> is mountainous" refers to

(A) Mountains

(B) Neighboring countries

(C) Switzerland

(D) Alps

**36.** Replace the word "impact" in the passage without changing the meaning of the sentence using one of the following :

(A) change

(B) alteration

(C) evolution

(D) influence

**37.** Cheese, chocolates, clocks etc. are produced

(A) All over Switzerland

(B) only in two cities of Switzerland

(C) in the mountainous regions of Switzerland

(D) in the non- mountainous regions of Switzerland

**34.** స్విట్జర్‌లాండ్ వాతావరణం ప్రపంచంలోని రోగులను ఆకర్షిస్తోందనే దానిని ఏ విధంగా పేర్కొనవచ్చు ?

(A) ఓదార్చే (B) హితమైన

(C) ఆనందకరమైన (D) గందరగోళపరిచే

**35.** "అది మొత్తం పర్వతమయం కాదు" అనే పదబంధంలోని <u>అది</u> కింది వాటిలో దేనిని సూచిస్తుంది ?

(A) పర్వతాలు

(B) పొరుగు దేశాలు

(C) స్విట్జర్‌లాండ్

(D) ఆల్ప్స

**36.** కింద ఇచ్చిన వాటిలో నుండి ఒక పదాన్ని పాఠ్యభాగంలోని 'ప్రభావం' అనే పదానికి బదులుగా ఆ వాక్యం అర్థం చెడకుండా ప్రత్యామ్నాయంగా ఎంపిక చేయండి.

(A) మార్పు

(B) ప్రత్యామ్నాయం

(C) పరిణామం

(D) ప్రాబల్యం

**37.** జున్ను, చాకొలేట్‌లు, గడియారాలు ఉత్పత్తి చేయబడేది

(A) స్విట్జర్‌లాండ్ మొత్తం

(B) స్విట్జర్‌లాండ్‌లోని కేవలం రెండు నగరాలు

(C) స్విట్జర్‌లాండ్‌లోని పర్వత ప్రాంతాలు

(D) స్విట్జర్‌లాండ్‌లోని పర్వతమయం కాని ప్రాంతాలు

38. The presence of excess arsenic in ground water causes

(A) Black foot disease

(B) Knock knee syndrome

(C) Methemoglobinemia

(D) Blue baby syndrome

39. Two skills associated with being a good listener are the ability

(A) To pay attention and to provide feedback

(B) To pay attention to and to provide a strong point of view in response to a given message

(C) To pay attention and to mask your disinterest when necessary

(D) To listen to more than one message at a time and provide constructive criticism

40. Words are

(A) Connotative (B) Symbols

(C) Unnecessary (D) Denotative

41. Undue stress regarding oral and/or written communication is known as

(A) Reticent apprehension

(B) Communication apprehension

(C) Communication block

(D) Ambivalent reticence

42. IP addresses are converted to

(A) A hierarchy of domain names

(B) Alpha numeric string

(C) A binary string

(D) A hexadecimal string

38. భూగర్భజలంలో అధిక ఆర్సెనిక్ ఉంటే కింది వాటిలో దేనిని కలిగిస్తుంది ?

(A) బ్లాక్‌ఫుట్‌వ్యాధి

(B) నాక్ నీ సింڈ్రోమ్

(C) మెథిమోగ్లోబినేమియా

(D) బ్లూ బేబి సిండ్రోమ్

39. మంచి శ్రోతగా ఉండటానికి కావలసిన రెండు నైపుణ్యాలు

(A) అవధానం కలిగి ఉండటంతో పాటు ప్రతిపుష్టిని తెలియజేయడం

(B) అవధానం కలిగి ఉండటంతో పాటు ఇచ్చిన సందేశానికి ప్రతిస్పందనగా బలమైన వైఖరిని తెలియజేయడం

(C) అవధానం కలిగి ఉండటంతో పాటు అవసరమైనపుడు మీ నిరాసక్తతను కప్పిపుచ్చగలగడం

(D) ఒకే సారి ఒకటి కంటే ఎక్కువ సందేశాలను వింటూ నిర్మాణాత్మక విమర్శను తెలియజేయడం

40. పదాలు అనేవి

(A) అర్థాన్ని సూచించేవి (B) చిహ్నాలు

(C) అనవసరమైనవి (D) నిర్దేశకమైనవి

41. మౌఖిక లేదా రాత పూర్వక భావప్రసరణలోని అనవసరపు ఒత్తిడిని ఏమంటారు ?

(A) మితభాషిత వ్యాకులత

(B) భావప్రసరణ వ్యాకులత

(C) భావప్రసరణ అవరోధం

(D) ద్విసంవేగ మిత భాషణం

42. IP అడ్రసులు ఏ విధంగా మార్చబడతాయి ?

(A) డొమైన్ పేర్ల శ్రేణి

(B) ఆల్ఫా న్యూమరిక్ స్ట్రింగ్

(C) బైనరీ స్ట్రింగ్

(D) హెక్సాడెసిమల్ స్ట్రింగ్

**43.** Drawing information or content from the work of another without acknowledging the source by citing a reference is considered to be plagiarism in all of the cases except

(A) Use the exact words of the author

(B) Reproducing a chart contained in another authors work

(C) When the information describes common knowledge

(D) When the information comes from an email or phone call

**44.** In a certain code language 'tree is very beautiful' is written as 'ka na da ta' and 'this is strong tree' is written as 'na pa sa ka'. How is 'beautiful' written in that code language ?

(A) da

(B) ta

(C) sa

(D) Data inadequate

**45.** The variable weight expressed in kilograms is measured in

1. Nominal Scale
2. Ordinal Scale
3. Interval Scale
4. Ratio Scale

**Codes** :

(A) 3 is correct

(B) 4 is correct

(C) 2 and 4 are correct

(D) 3 and 4 are correct

**43.** ఇతరుల సమాచారాన్ని లేదా విషయాన్ని రిఫరెన్సులో ప్రస్తావించకుండా వారికి తగిన గుర్తింపునివ్వకుండా తీసుకోవడాన్ని కింద ఇచ్చినవాటిలో ఒకదాన్ని మినహాయించి అన్ని సందర్భాలలో గ్రంథ చౌర్యం అంటారు. అది ఏది ?

(A) రచయిత యొక్క ఖచ్చితమైన పదాలను ఉపయోగించడం

(B) ఇతర రచయితల చార్టులను ఉన్నదున్నట్లుగా తిరిగి వాడటం

(C) సమాచారం సర్వసాధారణ జ్ఞానాన్ని వివరించేదైనప్పుడు

(D) ఈ-మెయిల్ లేదా ఫోన్ కాల్ ద్వారా సమాచారం వచ్చినపుడు

**44.** ఒక నిర్దిష్ట సంకేత భాషలో 'tree is very beautiful' అనేది 'ka na da ta' గా రాయబడి 'this is strong tree' అనేది 'na pa sa ka'గా రాయబడితే అదే సంకేత భాషలో 'beautiful' ను ఎలా రాయాలి ?

(A) da

(B) ta

(C) sa

(D) సమాచారం చాలినంత లేదు

**45.** చరరాశి బరువు కిలోగ్రామ్‌లలో తెలియచేసినట్లయితే దానిని ఎందులో మాపనం చేస్తారు ?

1. నామీకరణ మాపని
2. క్రమ సూచక మాపని
3. విరామ మాపని
4. నిష్పత్తి మాపని

కోడ్స్ :

(A) 3 సరైనది

(B) 4 సరైనది

(C) 2 మరియు 4 సరైనది

(D) 3 మరియు 4 సరైనది

Study the following table and solve the **Questions No. 46 & 47** based on it.

The following table shows the marks obtained by seven students in different subjects :

| Students Subjects | A | B | C | D | E | F | G |
|---|---|---|---|---|---|---|---|
| Reading Comprehension (out of 100) | 65 | 58 | 73 | 75 | 68 | 56 | 51 |
| Data Interpretation (out of 100) | 59 | 63 | 69 | 52 | 71 | 49 | 72 |
| Maths (out of 150) | 132 | 105 | 141 | 128 | 119 | 120 | 135 |
| Reasoning (out of 200) | 138 | 126 | 162 | 144 | 150 | 118 | 132 |
| English (out of 150) | 32 | 27 | 33 | 41 | 29 | 35 | 37 |
| Corporate awareness (out of 150) | 105 | 98 | 112 | 106 | 119 | 107 | 96 |
| **Total** | 531 | 477 | 590 | 546 | 556 | 485 | 523 |

**46.** Approximately what is the maximum difference between the percentage of total marks obtained by any two students.

(A) 13

(B) 10

(C) 12

(D) 20

**47.** What is the difference between the percentage of marks obtained by student E in Data Interpretation and Maths together and the percentage of marks obtained by student A in Reasoning and English together ?

(A) 16.3%

(B) 28.9%

(C) 12%

(D) 27.4%

కింద ఇచ్చిన పట్టికను చదివి **46** వ మరియు **47** వ ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.

కింది పట్టిక ఏడుగురు విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో పొందిన మార్కులను తెలియజేస్తుంది.

| విద్యార్థుల సబ్జెక్టులు | A | B | C | D | E | F | G |
|---|---|---|---|---|---|---|---|
| పఠన గ్రహణశక్తి (100 మార్కులకు) | 65 | 58 | 73 | 75 | 68 | 56 | 51 |
| సమాచార వ్యాఖ్యానం (100 మార్కులకు) | 59 | 63 | 69 | 52 | 71 | 49 | 72 |
| గణితం (150 మార్కులకు) | 132 | 105 | 141 | 128 | 119 | 120 | 135 |
| తార్కికత (200 మార్కులకు) | 138 | 126 | 162 | 144 | 150 | 118 | 132 |
| ఇంగ్లీషు (150 మార్కులకు) | 32 | 27 | 33 | 41 | 29 | 35 | 37 |
| కార్పోరేట్ అవగాహన (150 మార్కులకు) | 105 | 98 | 112 | 106 | 119 | 107 | 96 |
| మొత్తం | 531 | 477 | 590 | 546 | 556 | 485 | 523 |

**46.** ఎవరైనా ఇద్దరు విద్యార్థులు పొందిన మొత్తం మార్కుల శాతంల మధ్యగల గరిష్ఠ భేదం సుమారుగా ఎంత ?

(A) 13

(B) 10

(C) 12

(D) 20

**47.** సమాచార వ్యాఖ్యానం, గణితం రెండూ కలిపి విద్యార్థి E కు వచ్చిన మార్కుల శాతానికి తార్కికత, ఇంగ్లీషు రెండూ కలిపి విద్యార్థి A కు వచ్చిన మార్కుల శాతానికి మధ్య భేదం ఎంత ?

(A) 16.3%

(B) 28.9%

(C) 12%

(D) 27.4%

**48.** Which section of a research report sets the stage for the report and indicates where in the report each component, tables and figures can be found ?

(A) Preliminary pages

(B) Table of contents

(C) Main body

(D) Appendices

**49.** Indicate which of the four styles refers to the following statement : " Do not lecture me please ! I know exactly what I am doing".

(A) Open style

(B) Closed style

(C) Blind style

(D) Hidden style

**50.** Movements of the face that convey emotional meaning are called

(A) Displays

(B) Poker face

(C) Emblems

(D) Facial contortions

**51.** __________ is standardized method for transferring data between different computer systems or computer networks.

(A) Mobile data interface

(B) Electronic Data Interchange

(C) File transfer Protocol

(D) Electronic Device interface

**48.** పరిశోధనా నివేదికలోని ఏ విభాగం నివేదికలోని ప్రతి అంశం పట్టికలు, చిత్రాలు ఎక్కడ ఉన్నాయో తెలియజేస్తుంది ?

(A) ప్రాథమిక అంశాల పేజీలు

(B) విషయ సూచిక

(C) ప్రధాన సముదాయం

(D) అనుబంధములు

**49.** ''దయచేసి నాకు ఉపన్యాసం ఇవ్వకండి ! నేనేం చేస్తున్నానో ఖచ్చితంగా నాకు తెలుసు'' అనే ప్రవచనం కింద ఇచ్చిన వాటిలో ఏ శైలిని సూచిస్తుంది ?

(A) వివృత శైలి

(B) సంవృత శైలి

(C) అంధ శైలి

(D) దాపరిక శైలి

**50.** భావోద్వేగ అర్థాన్నిచ్చే ముఖ కవళికలను ఏమని పిలుస్తారు ?

(A) ప్రకటితాలు

(B) భావరహిత ముఖకవళిక

(C) చిహ్నాలు

(D) ముఖాన్ని చిట్లించడం

**51.** __________ అనేది వివిధ కంప్యూటర్లు లేదా కంప్యూటర్ నెట్‌వర్క్‌ల మధ్య సమాచార బదలాయింపునకు ప్రమాణీకరించబడిన పద్ధతి

(A) చలన సమాచార వినిమయ ప్రాంతం

(B) ఎలక్ట్రానిక్ సమాచార వినిమయం

(C) ఫైలు బదలాయింపు ఒడంబడిక

(D) ఎలక్ట్రానిక్ పరికర వినిమయ ప్రాంతం

52. Which one of the following is a term for an audio or video recording posted on a web site that can be downloaded and played later ?

(A) Podcast

(B) Blog

(C) VoIP

(D) RSS feed

53. Which of the following are the advantages with the communication Networking known as "Integrated Services Digital Network (ISDN)" ?

(i) Fast digital connectivity and the capability of providing for the integration of voice, video and other services

(ii) It accelerates the flow of information

(iii) It provide an opportunity to share hardware and software by several users

(iv) It provides the facilities of call waiting, diversion of calls and conference calls

(v) It provide the facility for controlling data base access and other security requirements

(A) i, ii, v are correct

(B) i, ii, iv are correct

(C) ii, iii, v are correct

(D) iii, iv, v are correct

52. దృశ్య శ్రవణ రికార్డింగ్‌ను వెబ్‌సైట్‌లోకి ఎక్కించిన తరువాత దించుకొని తదనంతరం ప్రదర్శించగలగడాన్ని సూచించే పదం ఏది ?

(A) పాడ్‌కాస్ట్

(B) బ్లాగ్

(C) VoIP

(D) RSS ఫీడ్

53. ''ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ డిజిటల్ నెట్‌వర్క్'' (ISDN) అని పిలువబడే భావప్రసరణ నెట్‌వర్క్‌లోని ప్రయోజనాలు కింద ఇచ్చిన వాటిలో ఏవి ?

(i) వేగవంతమైన డిజిటల్ సంధానత మరియు ధ్వని, దృశ్య తదితర సేవలను సమన్వయంతో అందించగలిగే సామర్థ్యం

(ii) సమాచార ప్రవాహాన్ని వేగవంతం చేయడం

(iii) అనేక మంది హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్‌లను పంచుకొంటూ వాడుకోగలిగే అవకాశాన్ని కలిగిస్తుంది

(iv) కాల్ వెయిటింగ్, కాల్ డైవర్షన్ మరియు కాన్ఫరెన్స్ కాల్స్ వంటి సౌకర్యాలను కలిగిస్తుంది

(v) డేటా బేస్ యాక్సెస్ మరియు ఇతర భద్రతావసరాల సౌకర్యాన్ని కలిగిస్తుంది

(A) i, ii, v సరైనవి

(B) i, ii, iv సరైనవి

(C) ii, iii, v సరైనవి

(D) iii, iv, v సరైనవి

54. You have been invited to participate in a research study and have been given an information sheet about the study. Which of the following statements best includes the information you expect to be included in the information sheet ?

(A) A brief summary of literature, focus of research and how research will affect you

(B) What the research is about, benefits and risks of the research and how your privacy will respected

(C) A brief summary of the literature review, how findings will be disseminated and a place to sign consent

(D) What the research is about, benefits of the research and how findings will be disseminated

55. A literature review is characterized by all of the following except :

(A) Summarise and report each article

(B) Use important topics as the organizational structure of the review

(C) Analyze all articles for similarities and differences related to major topics

(D) Discuss implications relative to the research problem

56. Which of the following is not a greenhouse gas ?

(A) $H_2S$ (B) $CO_2$

(C) $CH_4$ (D) CFCs

54. ఒక పరిశోధనలో మిమ్మల్ని పాల్గొనవలసిందిగా ఆహ్వానించి మీకు సమాచార పత్రం ఇవ్వడం జరిగింది. ఆ సమాచార పత్రంలో ఉండవలసిన సమాచారం కింది వాటిలో ఏది ?

(A) సాహిత్యానికి సంబంధించిన సంక్షిప్త సారాంశం, పరిశోధన కేంద్రీకరించే అంశం మరియు పరిశోధన మిమ్మల్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుందో తెలిపే సమాచారం

(B) ఆ పరిశోధన దేనికి సంబంధించింది, దాని ప్రయోజనాలు ప్రమాదాలు ఏవి, వంటి అంశాలతో పాటు మీ స్వంత విషయాల గోప్యత ఏ విధంగా గౌరవింపబడుతుందో తెలిపే సమాచారం

(C) సాహిత్య సమీక్ష యొక్క సంక్షిప్త సారాంశం, పరిశోధనా ఫలితాలు ఏ విధంగా వ్యాపింపజేస్తారు ఒప్పంద సంతకం చేయడానికి స్థలం వంటి సమాచారం

(D) పరిశోధన దేని కోసం, పరిశోధన ప్రయోజనాలేవి, పరిశోధనా ఫలితాలను ఏ విధంగా వ్యాపింపజేస్తారు వంటి సమాచారం

55. సాహిత్య సమీక్ష చిత్రీకరణ కింద ఇచ్చిన వాటిలో ఒకటి తప్ప మిగతా అన్నింటినీ కలిగి ఉంటుంది. అది ఏది ?

(A) ప్రతి వ్యాసం యొక్క సారాంశం, నివేదిక

(B) సమీక్ష యొక్క వ్యవస్థీకృత నిర్మాణానికి ప్రధాన అంశాలను ఉపయోగించడం

(C) ప్రధాన అంశాలకు సంబంధించిన పోలికలు, భేదాల కోసం వ్యాసాలన్నింటినీ విశ్లేషించడం

(D) పరిశోధనా సమస్యకు సంబంధించిన అంతర్భావాలను చర్చించడం

56. కింది వాటిలో ఏది హరిత గృహ వాయువు కాదు ?

(A) $H_2S$ (B) $CO_2$

(C) $CH_4$ (D) CFCs

57. Which of the following is considered as the correct sequence in the process of communication ?

(A) Acting → Message → Communication channel → Encoding → Receiver → Decoding → Feedback

(B) Sender → Message → Decoding → Communication Channel → Receiver → Encoding → Acting → Feedback

(C) Message → Sender → Encoding → Communication Channel → Receiver → Decoding → Acting → Feedback

(D) Message → Sender → Communication Channel → Decoding → Receiver → Encoding → Acting → Feedback

58. Which of the following are considered as the Semantic barriers in formal communication ?

(A) Organizational rules and regulations and policies of the organization

(B) Attitude of the superiors towards subordinates and Prejudice

(C) Distrust of superiors towards subordinates and Inattention

(D) Problem of language and absence of clarity and precision in the subject

57. భావ ప్రసరణ ప్రక్రియలోని సరైన వరుస క్రమంగా కింది వాటిలో దేనిని పరిగణిస్తారు ?

(A) చర్య → సందేశం → భావప్రసరణ మాధ్యమం → సంకేతనం → గ్రాహకుడు → విసంకేతనం → ప్రతిపుష్టి

(B) పంపించేవాడు → సందేశం → విసంకేతనం → భావప్రసరణ మాధ్యమం → గ్రాహకుడు → సంకేతనం → చర్య → ప్రతిపుష్టి

(C) సందేశం → పంపించేవాడు → సంకేతనం → భావప్రసరణ మాధ్యమం → గ్రాహకుడు → విసంకేతనం → చర్య → ప్రతిపుష్టి

(D) సందేశం → పంపించేవాడు → భావ ప్రసరణ మాధ్యమం → విసంకేతనం → గ్రాహకుడు → సంకేతనం → చర్య → ప్రతిపుష్టి

58. నియత భావప్రసరణలో అర్థ సంబంధ అవరోధాలుగా దేనిని పరిగణిస్తారు ?

(A) వ్యవస్థాగత నియమ నిబంధనలు, సంస్థ విధానాలు

(B) కింది స్థాయి ఉద్యోగుల పట్ల పై అధికారుల వైఖరి, దురభిప్రాయం

(C) కింది స్థాయి ఉద్యోగుల పట్ల పై అధికారులకు అపనమ్మకం, అవధానం లేక పోవడం

(D) భాషా సమస్య, విషయంలో స్పష్టత, ఖచ్చితత్వం లేక పోవడం

**59.** Which of the following statements are correct ?

(i) Communication is an Art and a Science

(ii) Communication is a Social process

(iii) Communication is a Human process

(iv) Communication is a biological process

(A) i, ii, iv are correct

(B) ii, iii, iv are correct

(C) i, iii, iv are correct

(D) i, ii, iii are correct

**60.** Which of the following are the most important factors in successful communication ?

(i) Empathy

(ii) Self-awareness

(iii) Memory

(iv) Positive thinking

(A) i and ii are correct, while iii and iv are incorrect

(B) i, ii, iii are correct, while iv is incorrect

(C) i, ii, iii, iv are correct

(D) iii and iv are correct, while i and ii are incorrect

**59.** కింద ఇచ్చిన వాటిలో ఏ ప్రవచనాలు సరైనవి ?

(i) భావప్రసరణ అనేది ఒక కళ, ఒక శాస్త్రం

(ii) భావప్రసరణ అనేది ఒక సామాజిక ప్రక్రియ

(iii) భావప్రసరణ అనేది ఒక మానవ ప్రక్రియ

(iv) భావప్రసరణ అనేది ఒక జీవ ప్రక్రియ

(A) i, ii, iv సరైనవి

(B) ii, iii, iv సరైనవి

(C) i, iii, iv సరైనవి

(D) i, ii, iii సరైనవి

**60.** విజయవంతమైన భావప్రసరణలో ఎక్కువ ప్రాధాన్యత కలిగిన కారకాలు ఏవి ?

(i) సహానుభూతి

(ii) స్వీయ అవగాహన

(iii) స్మృతి

(iv) సానుకూల ఆలోచన

(A) i, ii సరైనవి iii, iv సరైనవి కావు

(B) i, ii, iii సరైనవి iv సరైనది కాదు

(C) i, ii, iii, iv సరైనవి

(D) iii, iv సరైనవి i, ii సరైనవి కావు

Space for Rough Work